కుత్బుల్లాపూర్‌లో స్వతంత్ర అభ్యర్థి నామినేషన్

ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులుకు నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న స్వతంత్ర అభ్యర్థి దొంతుల భిక్షపతి

కుత్బుల్లాపూర్, నవంబర్ 6 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి సోమవారం ఒకే ఒక్క నామినేషన్ దాఖలైంది. సూరారం కాలనీ అల్లూరి సీతారామారాజు నగర్‌కు చెందిన దొంతుల భిక్షపతి స్వతంత్ర అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులుకు అందజేశారు.

బీఆర్ఎస్ గెలుపునకు కదంతొక్కిన కళాబృందం

జగద్గిరిగుట్టలో కళాకారుల కళాజాత, పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

జగద్గిరిగుట్ట, నవంబర్ 6 : ఉద్యమ శిఖరం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మరోసారి గద్దెనెక్కించాలని కళాకారులు గళమెత్తారు. జగద్గిరిగుట్ట చివరి బస్టాప్‌లో సోమవారం కార్పొరేటర్ జగన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ తెలంగాణగా పేరు గాంచిన జగద్గిరిగుట్ట బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి చెందిందన్నారు. డివిజన్ అభివృద్ధిలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ సహకారం ఉన్నదని, భవిష్యత్‌లో ఆర్టీసీ బస్టాండు, మెడికల్‌కాలేజీ ఏర్పాటవుతాయన్నారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. డప్పుల జోరుతో కళాజాత బృందం ప్రదర్శన అలరించింది. అనంతరం పలు కూడళ్లలో ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం

దుండిగల్, నవంబర్ 6 : పాఠశాలకు వెళ్లిన విద్యార్థి అదృశ్యమైన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ గ్రామానికి చెందిన శంకర్ కొడుకు సతీశ్‌కుమార్(11) స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. రోజు మాదిరిగానే ఈనెల 4న ఉదయం పాఠశాలకు వెళ్లిన సతీశ్‌కుమార్ తోటి విద్యార్థులతో గొడవపడ్డాడు. దాంతో ఉపాధ్యాయురాలు సతీశ్‌కుమార్‌ను మందలించి, రేపు మీ అమ్మానాన్నలను తీసుకురమ్మని చెప్పింది. సాయంత్రం పాఠశాల నుంచి విద్యార్థి ఇంటికి వెళ్లకుండా ఎటో పోయాడు. దాంతో తల్లిదండ్రులు రెండు రోజులు వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో సోమవారం పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. అయితే విద్యార్థి గతంలోనూ ఇల్లు విడిచి మళ్లీ వచ్చినట్లు తల్లిదండ్రులు తెలిపారు.

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు తీర్మానపత్రం అందజేస్తున్న మున్నూరు కాపు నాయకులు

గాజులరామారం డివిజన్‌లో బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

జీడిమెట్ల, నవంబర్ 6 : కుత్బుల్లాపూర్ విలేజ్ మహానగర్‌లో ఏర్పాటు చేసిన చింతల్ శెట్టిబలిజ సంక్షేమ సంఘం సభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ సోమవారం ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఎమ్మెల్యేకు తీర్మాన ప్రతిని అందజేశారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గణేశ్, నాయకులు రాయుడు, ప్రవీణ్, విజయ్ ప్రసాద్, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

* జగద్గిరిగుట్ట డివిజన్ తెలంగాణ మున్నూరు కాపు సంఘం వారు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మద్దతునిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం శ్రీనివాస్‌నగర్ శాఖ అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు ఆవుల నర్సయ్య, భాస్కర్, సత్యనారాయణ, కృష్ణ, రాజేందర్, నరేందర్, రమేశ్ పాల్గొన్నారు.

* జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కె.జగన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పూర్తి మద్దతు ప్రకటిస్తూ శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి టైల్స్ కార్మిక సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. టైల్స్ కార్మిక సంఘం నాయకులు రవి, యాదయ్య, వెంకన్న, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో జోరుగా చేరికలు

జగద్గిరిగుట్ట డివిజన్ సీసాల బస్తీకి చెందిన వంద మంది యువకులు, మగ్ధూంనగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు అజయ్ మిత్ర బృందం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారిని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

* గాజులరామారం డివిజన్ రోడామేస్త్రీనగర్ బీకి చెందిన ఇస్మాయిల్ రాజా ఆధ్వర్యంలో 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కార్పొరేటర్ రావుల శేషగిరి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

* గాజులరామారం డివిజన్ పరిధిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి 100 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ నాయకులు రషీద్‌బేగ్, మారయ్య, నవీన్, నాయకులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం..

• ఎమ్మెల్యేకు మద్దతుగా ఇంటింటికీ వెళ్లి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

ఇందిరమ్మకాలనీలో ప్రచారం చేస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, తదితరులు

దుండిగల్, నవంబర్ 6 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగు తున్నది. ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌కు మద్దతుగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్యనేతలు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతోపాటు మళ్లీ అధికారంలోకి వస్తే కేసీఆర్ ప్రభుత్వం అందించనున్న సంక్షేమ పథకాల మ్యానిఫెస్టో ప్రతులను అందజేసి ఓటు అర్థిస్తున్నారు. గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ల పరిధిలోని వివిధ డివిజన్లలో కార్పొరేటర్లు, నేతలు ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేస్తుండగా, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం హోరెత్తుతున్నది. కుత్బుల్లాపూర్ అభివృద్ధికి శ్రమిస్తున్న వివేకవంతుడైన కేపీ వివేకానంద్‌ను మరోసారి గెలిపించి హ్యాట్రిక్ విజయం కట్టబెడుదామని ప్రచారం చేస్తున్నారు.

*నిజాంపేట్ 12వ డివిజన్ పరిధి ఇందిరమ్మకాలనీ ఫేజ్-2, గాయత్రిగార్డెన్స్, బాలాజీహిల్స్ తదితర ప్రాంతాల్లో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి,నగర పార్టీ అధ్యక్షుడు వాకలపూడీ రంగరాయప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్,కార్పొరేటర్ సురేశ్ రెడ్డి,సీనియర్ నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డి, పెద్దసంఖ్యలో కార్యకర్తలు, నేతలు, మహిళలు పాల్గొన్నారు.

* నిజాంపేట్ 30వ డివిజన్ పరిధిలోని జర్నలిస్టు కాలనీలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు వాకలపూడీ రంగరాయ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు తలారీ వీరేశ్, నాయకులు కొలన్ సునీల్‌రెడ్డి, నగేశ్‌చారీ తదితరులు పాల్గొన్నారు.

* కుత్బుల్లాపూర్ సర్కిల్, సుభాశ్‌నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ,తెలుగుతల్లి నగర్‌లో స్థానిక బీఆర్ఎస్ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

అదేవిధంగా వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ కార్యదర్శి వి.నరేందర్‌రెడ్డి పలువురు కార్యకర్తలతో కలిసి మొదటి ఓం జెండా ప్రాంతంలో ప్రచారం చేశారు.

*దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, డీ పోచంపల్లిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మద్దికుంట సంజీవరెడ్డి, స్థానిక నేతలతో కలిసి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.

గ్యాస్ పైప్‌లైన్ లీకేజీ.. చెలరేగిన మంటలు

• ఇద్దరికి గాయాలు..

కుత్బుల్లాపూర్, నవంబర్ 6 : భాగ్యనగర్ గ్యాస్ పైపులైన్ లీకవుతుండగా అక్కడే ఓ వ్యక్తి సిగరేట్ తాగడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇద్దరు గాయపడ్డారు. ఈ సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సుచిత్ర నుంచి కొంపల్లి మార్గమధ్యలో గ్రీన్ పార్క్ సమీపంలో జాతీయ రహదారి వెడల్పు పనులు జరుగుతున్నాయి. జేసీబీ సహాయంతో గుంత తొవ్వుతుండగా గ్యాస్ పైప్‌లైన్‌కు తగిలి గ్యాస్ లీకవుతున్నది. దాంతో పక్కనే షాపుల నిర్వాహకులు,స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురై పరుగులు తీశారు. అదేసమయంలో సాయినాథ్, రాజు సిగరేట్ తాగుతుండటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వారిద్దరికీ గాయాలు కాగా స్థానికులు హుటాహుటిన ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు చేరుకొని జనాలను అప్రమత్తం చేయడంతో పాటు సంబంధిత భాగ్యనగర్ గ్యాస్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని లీకేజీగా మారిన పైపులైన్‌ను మరమ్మతులు చేయడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రశాంత్ తెలిపారు.

ఉచితంగా మామ్స్ మెటర్నిటీ కిట్ల పంపిణీ

చిన్నారులు, బాలింతలకు మామ్స్ కిట్లను పంపిణీ చేస్తున్న డాక్టర్ నయన్‌రాజ్, శ్రీఅపర్ణనయన్‌రాజ్

దుండిగల్, నవంబర్ 6 : బాచుపల్లిలోని మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎంఏఎంఎస్), మమత వైద్యశాల యాజమాన్యం మూడు నెలలలోపు చిన్నారుకు మామ్స్ మెటర్నిటీ కిట్లను పంపిణీ చేశారు. మమత వైద్యశాల డైరెక్టర్ పువ్వాడశ్రీఅపర్ణరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పువ్వాడ నయన్‌రాజు తెలిపారు. రూ. 3వేల విలువ చేసే ఈ కిట్ మాతృమూర్తులు,చిన్నారులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మమత వైద్యకళాశాలలో జర్నలిస్టులకు ఉచితంగా వైద్యసేవలు అందజేస్తామన్నారు. ఇందుకోసం త్వరలోనే హెల్త్‌కార్డులు అందజేస్తామని ఆయన తెలిపారు.